పాఠం

# 11. ముత్యాల చెమ్మ చెక్క ( ్మ, ్క )



చెమ్మ చెక్క చారడేసి మొగ్గ
అట్లు పొయ్యంగ ఆరగించంగ
ముత్యాల చెమ్మ చెక్క ముగ్గు లెయ్యంగ
రత్నాల చెమ్మ చెక్క రంగులెయ్యంగ
పగడాల చెమ్మ చెక్క పందిరెయ్యంగ
సీతమ్మ చెయ్యి రాముడందుకోంగ
సీతారాముల పెండ్లి చూసి వద్దాం రండి
మా ఇంట్లో పెండ్లి మళ్ళీ వద్దాం రండి.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## వినండి - మాట్లాడండి



(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మలో పిల్లలు ఏంచేస్తున్నారో చెప్పండి?

(ఇ) మీ స్నేహితులతో ఆటలాడేటప్పుడు పాడే పాటలు కొన్ని పాడండి.

(ఈ) మీరు ఎప్పుడయినా అట్లు తిన్నారా? మీ అమ్మ అట్లు ఎట్లా చేస్తుందో చెప్పండి?

(ఉ) మీకు నచ్చిన ఆట ఏది? అది ఎట్లా ఆడుతారు?


## చదువండి



(అ) కింది పదాలు చదువండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటి కింద గీత గీయండి.

| | | |
|---|---|---|
| చెమ్మచెక్క | సీతమ్మ | పందిరెయ్యంగ |
| రంగులెయ్యంగ | చెయ్యి | పొయ్యంగ |

(ఆ) కింది పదాలు చదువండి. ్మ, ్య ఒత్తులున్న అక్షరాలకు '◯' చుట్టండి.



| | | | |
|---|---|---|---|
| అమ్మ | అమ్మాయి | కొయ్య | ఉయ్యాల |
| గుమ్మి | కమ్మీలు | నెయ్యి | వెయ్యి |
| తమ్ముడు | తుమ్మెద | నుయ్యి | గొయ్యి |
| కొమ్ములు | నిమ్మకాయ | పొయ్యి | అయ్య |
| దిమ్మిస | తుమ్ములు | చిలుక్కొయ్య | కయ్యం |



(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదువండి.



| | | | |
|---|---|---|---|
| 1. అమ్మ | - అమ | 4. కొయ్య | - కొయ |
| 2. కమ్మలు | - కమలు | 5. బియ్యం | - బియం |
| 3. తమ్ముడు | - తముడు | 6. ఉయ్యాల | - ఉయాల |

SCERT TELANGANA

**(ఈ) కింది పేరా చదువండి. వాక్యాలలోని ఖాళీలు పూరించండి.**

శివ బడి నుండి వచ్చాడు. ఆకలైతున్నది, అన్నం పెట్టుమని అమ్మను అడిగాడు. బియ్యం కడిగి పొయ్యి మీద పెట్టానని వాళ్ళమ్మ చెప్పింది. అంతసేపు తమ్ముడితో ఆడుకోమన్నది. శివ తమ్ముడితో ఆడుకొంటున్నాడు. కొద్దిసేపటికి అమ్మ నెయ్యి వేసిన అన్నం తెచ్చింది. పప్పు కలిపి పెట్టింది. అన్నం కమ్మగా ఉన్నది. శివ సంతోషంతో తిన్నాడు.

1. శివ ..................... తో ఆడుకొంటున్నాడు.
2. అమ్మ ................... వేసిన అన్నం తెచ్చింది.
3. అన్నం .............. గా ఉన్నది.
4. శివ సంతోషంతో .....................

**(ఉ) కింది వాక్యాలు తప్పులు లేకుండా ధారాళంగా చదువండి.**

ఆదివారం అరుణ ఆడుకుంటుంటే
అమ్మ రమ్మని పిలిచింది
ఎందుకు అని అడిగింది
నిమ్మకాయలు తేవడానికి అన్నది
ఎందుకు అని అడిగింది
పులిహోర చేయడానికి అన్నది
పులిహోర తింటే ఎంత కమ్మగుంటదో!



**(ఊ) కింది వాక్యాలలో సరైన పదం ఉంచి రాయండి.**

(నాయనమ్మ, అమ్మమ్మ, తాత, చిన్నాన్న)

1. అమ్మకు అమ్మను ............................ అంటారు.
2. నాన్నకు అమ్మను.......................................... అంటారు.
3. నాన్నకు నాన్నను ......................................... అంటారు.
4. ..................................అంటే నాన్నకు తమ్ముడు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22
SCERT TELANGANA

## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతాలు రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మ్మ | మ్మా | | | | | | | | | | | | |
| య్య | య్యా | | | | | | | | | | | | |

1. ఉదా : అమ్మాయి
2. ______________
3. ______________
4. ______________
5. ______________
6. ______________
7. ______________
8. ______________
9. ______________
10. ______________
11. ______________
12. ______________

(ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో కొన్ని పదాలు ఏర్పడుతాయి. వాటిని కింది గీతలలో రాయండి. ఎక్కువ పదాలు రాసినవారు విజేతలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| దే | శం | న్న | ని | ల | యం |
| వ | డ | క | మా | య | కొ |
| త | తొ | ్ర | బు | అ | య్య |
| మొ | న | చొ | ర | వ్వ | గ |
| ర | కొ | మ్మ | బ | ద్ద | ము |

1. ఉదా: క్ర
2. ______________
3. ______________
4. ______________
5. ______________
6. ______________
7. ______________
8. ______________
9. ______________
10. ______________
11. ______________
12. ______________
13. ______________
14. ______________

SCERT TELANGANA

(ఇ) కింది వాక్యాలు చదువండి. జవాబులు రాయండి. ఇట్లాంటివి మరికొన్ని రాయండి.

1) పచ్చని కిరీటం పెట్టుకుంటుంది. కూరలల్ల నేనే రాణినంటుంది. ఏమిటది?..........

2) భౌ భౌ అంటుంది. ఇంటికి కాపలా ఉంటుంది. ఏమిటది? ...........................

3) ............................................................ ఏమిటది? ........................

4) ............................................................ ఏమిటది? ........................



## సృజనాత్మకత

**మీకు తెలిసిన పక్షుల బొమ్మలు సేకరించి అతికించండి. వాటి పేర్లు రాయండి. మీకు నచ్చిన ఒక పక్షి గురించి రాయండి.**



..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# ఆలోచన



## చదువు - ఆనందించు




SCERT TELANGANA